# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 42, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 10- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ట్రంప్ గద్దె దిగడమా, నాన్సెన్స్!

మస్క్ జోస్యాన్ని ఖండించిన వాన్స్

డెమొక్రాట్లకు మద్దతిస్తే ఖబడ్దార్: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వివాదంపై మిగతా 2లో

## అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు.. కొలంబియాలో ఉద్రిక్తత

అమెరికాలోని కొలంబియాలో దారుణం చోటుచేసుకుంది. కొలంబియన్ మితవాద ప్రతిపక్ష సెనేటర్, వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39)పై కాల్పులు జరిగాయి.



బొగోటా: అమెరికాలోని కొలంబియాలో దారుణం చోటుచేసుకుంది. మిగతా 2లో

## 'ఆ పిచ్చోడితో నేను మాట్లాడను'

డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ ఆప్తమిత్రులు.



వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ మిగతా 2లో

## మా ఓటమికి అమరావతి కూడా ఒక కారణమే



- రాజధాని అంశంపై తమ పార్టీ అధినేత జగన్‌తో చర్చిస్తామన్న మాజీ మంత్రి జోగి రమేశ్
- జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అమరావతి అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్న జోగి రమేశ్
- రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్

వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి అమరావతి కూడా మిగతా 2లో

## "వేశ్యలు" అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను
# ఉపేక్షించే పరిస్థితే లేదు

### విషం చిమ్మడంలో గట్టు దాటారు

### నీచ సంస్కృతికి చెక్ పెడతాం

### నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది'

రాజధాని మహిళలపై సాక్షి టీవీలో జర్నలిస్ట్ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు

జర్నలిస్ట్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, ఖండన

స్త్రీ జాతిని అవమానిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన సీఎం

మాజీ సీఎం జగన్ తీరుపై చంద్రబాబు అసంతృప్తి, విచారం

మహిళల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు క్షమించరాని నేరం

మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని నీచంగా మాట్లాడారు

రాజధానిపై విషం చిమ్మడంలో గట్టు దాటారు: చంద్రబాబు

రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజధాని గురించి, అక్కడి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మిగతా 2లో



## రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు'



- రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
- ఈ రాయచోటి-వేంపల్లి రోడ్డు(ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు(ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింక్ రోడ్డు అభివృద్ధి చేయుటకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.
- ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రాయచోటి-వేంపల్లి రోడ్డు(ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు మిగతా 2లో

## రాజధానిపై కుట్రలు చేసేవారిపై
# కఠిన చర్యలు తప్పవు

### జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారు

మాకు సంబంధంలేదని ఆ చానెల్ తప్పించుకోలేదు

ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం

ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర దాగి ఉందని ఆరోపణ

మహిళలను, బౌద్ధ వారసత్వాన్ని అవమానించడం దారుణమన్న జనసేనాని



అమరావతి: రాజధాని అమరావతి మహిళలపై కృష్ణంరాజు వ్యాఖ్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. "అమరావతిపై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు.అమరావతిలో విలసిల్లిన బౌద్ధాన్ని అవహేళన చేశారు. ఆ ప్రాంత చారిత్రక, మిగతా 2లో

## రాష్ట్రంలో మహిళలు,
# బాలికలకు భద్రత కరువు

### వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

శాంతిభద్రతల నిర్వహణలో సీఎం ఘోరంగా విఫలం

రెడ్‌బుక్ రాజ్యాంగం, డైవర్షన్ పాలిటిక్స్‌పై మాత్రమే దృష్టి

కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద బాధ్యతే లేదు

తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా తన్మయిని కాపాడలేకపోయారు



అమరావతి: చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ అధ్యుక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి



నిజమైన కులగణన అనుమానమే

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

మిగతా 2లో

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు ఈ దుస్థితి'



- కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.
- కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే మిగతా 2లో

## మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే
# అలవాటు మాకు లేదు

కాళేశ్వరంపై వాస్తవాలు వివరించినా ఆయన అబద్ధాలు ఆపట్లేదని ఆగ్రహం

కమీషన్ల కోసం కాంగ్రెస్ తొలుత టెయిల్ వర్క్స్ చేపట్టి హెడ్ వర్క్స్ వదిలేసిందని ధ్వజం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు.

హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని అన్నారు. అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు.

మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలు చెప్పామని అన్నారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం మీ అలవాటు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. దుష్ప్రచారాన్ని ఆధారాలతో మిగతా 2లో

## మాగంటిని చూసి.. కన్నీరు పెట్టిన కేసీఆర్



- జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారు.
- ఈ నేపథ్యంలో మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. మిగతా 2లో

# ట్రంప్ గద్దె దిగడమా, నాన్సెన్స్!

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందించారు. అధ్యక్షునితో తలపడటం ద్వారా ఆయన పెద్ద తప్పిదం చేస్తున్నారన్నారు. ఎప్‌స్టీన్ లైంగిక కుంభకోణంతో ట్రంప్‌కు సంబంధముందని, ఆయన గద్దె దిగి వాన్స్ అధ్యక్షుడు కావడం ఖాయమని మస్క్ పేర్కొనడం తెలిసిందే. ఆ వ్యాఖ్యలను 'నాన్సెన్స్'అంటూ వాన్స్ శుక్రవారం కొట్టిపారేశారు. అధ్యక్షునిగా ట్రంప్ అద్భుతంగా పని చేస్తున్నారన్నారు. ఆయనపై మస్క్ ఆరోపణలను ఖండించారు. "ఇలాంటి గొడవలు అందరి విషయంలోనూ జరుగుతుంటాయి. అందులోనూ మస్క్ చాలా ఎమోషనల్. కాస్త నెమ్మదించారంటే అంతా సర్దుకుంటుంది. కొంతకాలానికి ఆయనే మా వద్దకు తిరిగొస్తారు"అని అభిప్రాయపడ్డారు.

## అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు.. కొలంబియాలో ఉద్రిక్తత

కొలంబియన్ మితవాద ప్రతిపక్ష సెనేటర్, వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39)పై కాల్పులు జరిగాయి. బొగోటాలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం ఆయన ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగ్యుల్ ఉరిబ్ టర్బే జనం మధ్య ప్రసంగిస్తుండగా, ఆయనపై కాల్పులు జరిగినట్లు వీడియోలో కనిపిస్తోంది. కొంతమంది అతనిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు కూడా ఈ వీడియోలో ఉన్నాయి. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అటార్నీ జనరల్ లూజ్ అడ్రియానా కామార్గో కారకోల్ మీడియాతో మాట్లాడుతూ మిగ్యుల్ ఉరిబ్ టర్బే ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్నారని తెలిపారు.

# 'ఆ పిచ్చోడితో నేను మాట్లాడను'

ఆప్తమిత్రులు. కానీ ఇప్పుడు బద్ధ శత్రువులు. ట్రంప్ ఏ ముహూర్తాన బిగ్ బ్యూటిఫుల్ బిల్ తెచ్చారో నాటి నుంచి వాళ్లిద్దరి మధ్య సఖ్యత దెబ్బ తింది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఆ పిచ్చోడితో నేను మాట్లాడేంది అని ట్రంప్ అంటుంటే.. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు కూడా ఉందంటూ మస్క్ బాంబు పేల్చారు. సంబంధిత ఆధారాల్ని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కొద్ది సేపటికే ఆ ట్వీట్‌ను డిలీట్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్‌తో మస్క్ రాజీకి సిద్ధమయ్యారనే ప్రచారం జోరందుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఢీ అంటే ఢీ అంటున్న టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ వెనక్కి తగ్గారా? ట్రంప్‌తో రాజీకి రెడీ అయ్యారా?. అంటే అవుననే అనిపిస్తున్నాయి మస్క్ చర్యలు.జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన ఫైల్స్‌ను మస్క్ డిలీట్ చేశారు.

## మా ఓటమికి అమరావతి కూడా ఒక కారణమే

ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణాలను విశ్లేషించారు. ఈ క్రమంలో జోగి రమేశ్ రాజధాని విషయంలో తమ పార్టీ స్టాండ్‌కు భిన్నంగా వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో జోగి రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రాజధాని విషయంలో తమ పార్టీ పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడిన జోగి రమేశ్.. ఈ విషయంపై తమ పార్టీ అధినేతతోనూ చర్చిస్తామని అన్నారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే మూడు రాజధానులను తీసుకువచ్చారని చెప్పారు. కానీ అది రాష్ట్ర ప్రజలకు నచ్చలేదని అన్నారు. తమ పార్టీ ఓటమికి అమరావతి అంశం కూడా ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు.తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతిని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని జోగి రమేశ్ చెప్పుకొచ్చారు. తమ పార్టీ నాయకుడు జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. తాము చెప్పినట్లుగా చంద్రబాబు కూడా విశాఖ ఆర్థిక రాజధాని అంటున్నారని గుర్తు చేశారు. తాము ఆశించినట్లే ఇప్పుడు విశాఖను ఒక రాజధానిగా కూటమి ప్రభుత్వం చేసిందన్నారు.అక్కడ కూడా పెట్టుబడులు వచ్చి అభివృద్ధి చేయాలన్నదే తమ పార్టీ ఉద్దేశంగా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని జగన్ చాలా సార్లు చెప్పారన్నారు. అభివృద్ధి అనేది ఒకే చోట కేంద్రీకృతం కావొద్దనేదే జగన్ ఉద్దేశమని, అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలని జగన్ చూశారని జోగి రమేశ్ అన్నారు. ప్రస్తుతం జోగి రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు'

(ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింక్ రోడ్డు అభివృద్ధి చేయుటకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాయచోటి-వేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డను రూ.11.07 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషితో రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని రోడ్లన్నీ మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వేంపల్లి రాయచోటి మధ్య ఆగిపోయిన రోడ్డు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.గత ఏప్రిల్, మే నెలలో అధికంగా ఉన్న నీటి సమస్యలు పరిష్కరించేందుకు రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతన బోర్లు వేసి తాగు నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రాధాన్యత క్రమంలో పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత నితిన్ గట్కరి గారి నేతృత్వంలోన నేషనల్ హైవే రోడ్లకు ఒక మహర్దశ వచ్చిందన్నారు. గువ్వల చెరువు ఘాట్ నందు టన్నెల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి గువ్వల చెరువు ఘాట్ రోడ్డు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి

ఈసీ అధికారుల మనో ధైరాన్ని దెబ్బతీసే రీతిలో రాహుల్ మాట్లాడారని.. ఇది సరైన పద్ధతి కాదని ఈసీ వివరణ ఇచ్చింది. మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి అన్ని వివరాలు ఈసీ వెబ్‌సైట్‌లో ఉన్నట్టు వెల్లడించింది.ఆరోపణలపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చినప్పటికి మళ్లీ అవే ఆరోపణలు చేయడం తగదని ఈసీ వ్యాఖ్యానించింది. తాజాగా ఈసీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఎన్నికల కమిషన్ ఒక రాజ్యాంగ సంస్థ.లేఖలను బహిర్గతం చేయడం సరైంది కాదు. తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. మహారాష్ట్రతో సహా అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటరు జాబితాలను ప్రచురించాలి. మహారాష్ట్ర పోలింగ్ బూత్‌ల సీసీఫుటేజ్ విడుదల చేయాలి. నిజం చెబితే ఈసీపై విశ్వసనీయత పెరుగుతుంది అని రాహుల్ ఎక్స్‌లో పేర్కొన్నారు.కేంద్రం చేపట్టే కులగణన సర్వేపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అనుమానం వ్యక్తం చేశారు.

# మాగంటిని చూసి.. కన్నీరు పెట్టిన కేసీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారు. ఈ నేపథ్యంలో మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. కాసేపటి క్రితమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. మాగంటి గోపీనాథ్ ఇంటికి చేరుకున్నారు. అనంతరం, మాగంటి భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ క్రమంలో కేసీఆర్ భావోద్వేగానికి గురైన పెద్దాయన కన్నీరు పెట్టుకున్నారు. మాగంటి మృతదేహాన్ని చూసి ఆవేదన చెందారు. అనంతరం, మాగంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాగంటి కుమారుడిని అప్యాయంగా దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ సీనియర్ నేత , జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల.. ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. సంతాపం ప్రకటించారు. మాగంటి మరణం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయనేతగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కేసీఆర్.. మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు ఈ దుస్థితి'

ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82 టీఎంసీలు, 2021-22లో 33 టీఎంసీలు, 2022-23లో 25.97 టీఎంసీలు, 2023-24లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమీషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత ఆర్థిక నష్టం జరిగిందని, రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రతిపాదించింది బీఆర్ఎస్ హయాంలోనే అని, నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, మేడిగడ్డ కుంగింది కూడా బీఆర్ఎస్ హయాంలోనే అని తెలిపారు. ఫరక్కా బ్యారేజీని నీటి మళ్లింపు కోసం కడితే.. కాళేశ్వరం బ్యారేజీలు నిధుల మళ్లింపు కోసం నిర్మించారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ అవినీతికి కాళేశ్వరం బ్యారేజీలే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే అని తెలిపారు.తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి 100 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగిందని, తుమ్మిడిహెట్టి బ్యారేజీ కడితే 100 కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేవి అని ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాదని.. తిప్పిపోతల పథకమని విమర్శించారు. ఐదేళ్లలో 162 టీఎంసీల నీటిని ఎత్తిపోసి.. 62 టీఎంసీలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన పథకమని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మానేరు, అప్పర్ మానేరు, సింగూరు రిజర్వాయర్లు బీఆర్ఎస్ హయాంలో కట్టలేదని.. ఆ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కింద రూ.6,156 కోట్లను వెచ్చించడం జరిగిందని, 2016 నాటికి రూ.11,679 కోట్లను వెచ్చించారని తెలిపారు.తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజు కూడా సీడబ్ల్యూసీ చెప్పలేదని.. అది పచ్చి అబద్ధమని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# "వేశ్యలు" అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను ఉపేక్షించే పరిస్థితే లేదు

'వేశ్యలు' అంటూ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో సాగుతున్న ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు."తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం.రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వం పై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.మీడియా విశ్లేషణల పేరుతో రాజధాని అమరావతి మహిళలపై దారుణ వ్యాఖ్యలు చేయడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టుదాటి ప్రవర్తించారని, మన తల్లులు, చెల్లెళ్లపై ఇలాంటి దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. 'ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. రాజధాని ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నా. తన సొంత మీడియా ద్వారా జరిగిన ఈ దారుణాన్ని మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టుదాటి మహిళల మనోభావాలను గాయపరచినవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలను గౌరవించి, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది' అని చంద్రబాబు ట్వీట్ చేశారు.ఒక స్ఫూర్తిగా పనిచేసిందని కొనియాడారు. గౌలిగూడ గల్లీ నుంచి హర్యాణ గవర్నర్‌గా దత్తాత్రేయ ఎదిగారని అన్నారు. తన సుదీర్ఘ ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులు చూశారని తెలిపారు. ఏ రోజూ దత్తాత్రేయ ప్రజలతో సంబంధాలు కోల్పోలేదన్నారు. దత్తాత్రేయ, కిషన్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. అలయ్ బలయ్‌తో రాజకీయలకు అతీతంగా కార్యక్రమం నిర్వహించే వారని తెలిపారు.పుస్తకావిష్కరణకు అన్ని పార్టీల నేతలు వచ్చారని, దత్తాత్రేయ బీజేపీ నేత అని.. పార్టీ కార్యక్రమం అనే భావన ఎవరికీ లేదని, ఒక మర్యాద కలిగిన రాజకీయ నాయకుడిగా చూస్తారని హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా రాజకీయాల్లోకి వచ్చే వారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకం చదవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయనను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. జాతీయ స్థాయిలో వాజ్‌పేయికి ఉన్న గౌరవం.. రాష్ట్ర స్థాయిలో బండారు దత్తాత్రేయకు ఉందన్నారు. హైదరాబాద్‌లో నేతలు పీజేఆర్, బండారు దత్తాత్రేయ పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఎవరికీ ఏ కష్టమొచ్చినా.. ఏదైనా అవసరం ఉన్నా.. జంటనగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది వీరు ఇద్దరే అని కొనియాడారు. తాము తీసుకునే నిర్ణయాల్లో పీజేఆర్, దత్తాత్రేయ స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుందని అన్నారు. ఇటీవల ప్రధాని మోడీతో నీతి ఆయోగ్ కార్యక్రమంలో పాల్గొన్న విషయాన్ని గుర్తుకు చేశారు. మధ్యాహ్నం తినే సమయంలో ప్రధానితో ఈ విషయం మాట్లాడినట్లు చెప్పుకొచ్చారు. స్కూల్ మోడీ దగ్గర, కాలేజ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర చదువుకున్నా.. ఇప్పుడు ఉద్యోగం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నానంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని శిల్పకలావేదికలో బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ఆధారంగా రాసిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రజల కథే నా ఆత్మకత పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం పుస్తక ప్రతులను అతిథులకు అందజేశారు.విద్యాసాగర్ రావు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఇవాళ హైదరాబాదులో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది.

# మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదు

సహా నిరూపించామని అన్నారు. అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు. మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలు చెప్పామని అన్నారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం మీ అలవాటు. ఐదేళ్లలో మేడిగడ్డలో 162 ఏీజ లే ఎత్తిపోశామంటున్నారు. కాళేశ్వరం పంప్‌హౌస్‌ల నుంచి ఎత్తిపోసిన నీటి గురించి కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఇరిగేషన్ మంత్రి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికైనా అబద్ధాల ప్రచారం మానుకోవాలని హరీష్ రావు హితవు పలికారు.అంతకుముందు మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82 టీఎంసీలు, 2021-22లో 33 టీఎంసీలు, 2022-23లో 25.97 టీఎంసీలు, 2023-24లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.కాళేశ్వరంపై వాస్తవాలు వివరించినా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అబద్ధాల ప్రవాహాన్ని ఆపడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై స్పందిస్తూ మంత్రి ఉత్తమ్ చేసిన విమర్శలను హరీశ్‌రావు ఖండించారు. 'ఐదేళ్లలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్లు 162 టీఎంసీలు మాత్రమేనని చెబుతున్న ఉత్తమ్.. కాళేశ్వరంలో భాగమైన ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు లిఫ్ట్ చేసిన నీటి వివరాలు చెప్పడం లేదని ఆక్షేపించారు. లక్ష్మీ, సరస్వతి, పార్వతి, నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల నుంచి ఎత్తిపోసిన నీళ్ల వివరాలు దాచిపెడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం కట్టిన మూడేళ్లలోనే మేడిగడ్డ నుంచి 162.41 టీఎంసీలు, అన్నారం నుంచి 172.86 టీఎంసీలు, సుందిళ్ల నుంచి 172.12 టీఎంసీలు, నంది మేడారం పంప్‌హౌస్ నుంచి 181.70 టీఎంసీలు, గాయత్రి పంప్‌హౌస్ నుంచి 179.41 టీఎంసీల గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టులోకి ఎత్తిపోశామన్నారు. మంత్రికి తెలియకుంటే ఇంజనీర్లను అడిగి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఏ ప్రాజెక్టు నిర్మించినా తొలి దశలోనే పూర్తి ఆయకట్టుకు నీరు అందించడం సాధ్యపడదనే విషయంతోపాటు కాల్వలు తవ్వుతున్నకొద్దీ నీరు అందే ఆయకట్టు పెరుగుతుందనే విషయాన్ని మంత్రి తెలుసుకోవాలన్నారు.

ఎస్సారెస్పీ, నాగార్జున సాగర్, కల్వకుర్తి దేవాదుల సహా ఏ ప్రాజెక్టులో అయినా మొదట హెడ్ వర్క్స్ పూర్తి చేసి టెయిల్ వర్క్స్ తర్వాత పూర్తి చేస్తుంటారని.. కానీ కాంగ్రెస్ మాత్రం కమీషన్ల కోసం తోక పనులు ముందు మొదలుపెట్టి, హెడ్ వర్క్స్ వదిలి పెట్టిందని హరీశ్‌రావు విమర్శించారు. తలాతోక లేని మాటలు మానుకొని అబద్ధాల ప్రచారం మానాలని హితవు పలికారు.లంగాణ కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్టుపై కొంత కాలంగా కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ తిప్పికొట్టింది. అబద్ధాలే ప్రాతిపదికగా కాంగ్రెస్ నేతలు పనిగట్టుకొని వ్యాప్తి చేస్తున్న అసత్యాలను, వేస్తున్న నిందలను బద్దలుకొట్టింది. తెలంగాణ జీవధార కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను, కుతంత్రాలను సాగునీటిశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు తుత్తునియలు చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ సీనియర్ నేతలందరి ముందు హరీశ్‌రావు కాళేశ్వరంపై గంటన్నరపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ఎందుకు కట్టారో, ఎందుకు రీడిజైన్ చేయాల్సివచ్చిందో గణాంకాలు, లేఖలు, జీవోలు సాక్ష్యంగా ఆయన సోదాహరణంగా వివరించారు. కాళేశ్వరం కూలిందని, అదిక పనికిరాదని, అవినీతి జరిగిందని అధికార పార్టీ నాయకులు చేస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, వాస్తవాలను తెలంగాణ ప్రజానీకం ముందుంచారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ స్వయంగా మేడిగడ్డను ఎంపిక చేసిన విషయాన్ని ఆధారాలతో సహా వివరించారు.మహారాష్ట్ర అంగీకరించకపోవడం, నీటి లభ్యతలేదని సీడబ్ల్యూసీ తేల్చిచెప్పడం, వన్యప్రాణి సంరక్షణ సమస్యలు తలెత్తడం, రిజర్వాయర్ల సామర్థ్యం సరిపోదని తేలడం కారణాల దృష్ట్యా తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాల్సివచ్చిందని హరీశ్ అరటిపండు ఒలిచినట్టు చెప్పిన విషయం యావత్ తెలంగాణ ప్రజానీకానికి అర్థమైంది. ఒక్క సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్‌కు తప్ప!

'రామాయణం అంతా విని రాముడికి సీత ఏమైతది' అన్నట్టు కాళేశ్వరం కథంతా విని కూడా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టు స్థలాన్ని ఎందుకు మార్చారంటూ పాతపాటే పాడటం విడ్డూరం!కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల జీవధార అని, రైతుల కల్పతరువు అని మాజీ మంత్రి హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. మేడిగడ్డ బరాజ్‌లో 86 పిల్లర్లలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలినట్టుగా కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ నివేదికలో పేర్కొన్నట్టు బరాజ్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో హరీశ్ గంటన్నరపాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక ఎకరాకూ నీళ్లివ్వలేదని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరంపై నిజానిజాలను ప్రజలకు వివరిద్దామని, ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు ప్రజా ఉద్యమాలు చేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడిన తాము తాటాకు చప్పుళ్లకు భయపడబోమని స్పష్టంచేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాజాప్తా హాజరవుతామని చెప్పారు.నాడు 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్నసాగర్ రిజర్వాయర్ చేపడితే భూకంపాలు వస్తయని అనేకమంది రాజకీయం చేసింండ్రు. కరెంటు చార్జీలు భారమని గగ్గోలు పెట్టిండ్రు. కమిషన్లకు వెళ్లి మరీ ఫిర్యాదులు చేసింండ్రు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లంపల్లి రిజర్వాయర్ కడుతుంటే ఒక్కరూ మాట్లాడరు.

# రాజధానిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు

ఆధ్యాత్మిక సంపదను విస్మరించవద్దు. రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన వారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీలు, 14శాతం బీసీలు ఉన్నారు. రాజధానిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు. విశ్లేషకుడి ముసుగులో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర ఉంది. ఇలాంటి కుట్రలను ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగా విశ్లేషించాలి. రాజధానిని, అక్కడి మహిళలను అవమానించేందుకు కుటిల యత్నం" అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, పద్మవిభూషణ్ రామోజీరావు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళు లర్పించారు.ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ప్రజాపక్షం వహిస్తూ అక్షర సమరం సాగించి.. మీడియా రంగంలో మేరునగధీరుడిగా నిలిచారు రామోజీరావు. ఎన్నో ఒత్తిళు,, వేధింపులు ఎదురైనా ఎక్కడా తలొగ్గక..తను ఎంచుకున్న బాటలో ధైర్యంగా ముందడుగు వేశారు. రామోజీరావు అస్తమించి ఏడాది పూర్తయినా.. ఆయన అందించిన స్ఫూర్తి కొనసాగుతోంది. వారికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నా"అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంత మహిళలను, ఈ నేల చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు."ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా... ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు... చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక... నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి" అని స్పష్టం చేశారు.

ఆచార్య నాగార్జునుడు కాలంలో విలసిల్లిన బౌద్ధం

అమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలు కూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలు చెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు- ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

కుల ముద్రలు వేశారు... మహిళలను అవమానిస్తున్నారు

రాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్ఠను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు.టీవీ ఛానెల్ ద్వారా రాజధాని ప్రాంత మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయించారు. అంటే అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా? అమరావతి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను అవహేళన చేయడమే కదా?ఈ ప్రాంతంపై కక్షపూరితంగా, ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశంగా కనిపిస్తోంది. ఈ విధంగా కుట్రలు చేసి దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. నీచ వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలకు పోలీసులు ముందుకు వెళతారు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో మహిళలు, బాలికలకు భద్రత కరువు

అనంతపురంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా, రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండాపోయింది. శాంతిభద్రతల నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఫల్యం ఇలాంటి దారుణాల రూపంలో ప్రతిరోజూ కనిపిస్తూనే ఉంది. అనంతపురంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారు. తమ కుమార్తె కనిపించడం లేదని ఈ నెల 3న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ అమ్మాయిని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆరు రోజుల తర్వాత కూడేరు మండలం బ్రాహ్మణపల్లె సమీపంలో తన్మయి మృతదేహాన్ని గుర్తించారు. తన్మయి హత్య పూర్తిగా యంత్రాంగ వైఫల్యమే. ఒక అమ్మాయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పుడు అక్కడ పోలీసులు ఏం చేస్తున్నారు? ప్రభుత్వం ఏం చేస్తోంది? ఆరు రోజుల క్రితం ఫిర్యాదు వచ్చినా సరే ఎందుకు పట్టించుకోలేదు? అసలు రాష్ట్రంలో కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద దృష్టి ఉందా? కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజల రక్షణ పట్ల బాధ్యత అనేది ఉందా? తన్మయి హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలి' అని నిప్పులు చెరిగారు. ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వివరణతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. "ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎసలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తనకు తెలిసినదేమిటో కమిషన్ ఎదుట చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా విచారణకు వెళ్లారు" అని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కమిషన్‌ను కలుస్తామని, తమ వైఖరి చెబుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ బయటికి వచ్చి ప్రాజెక్టు ఎంతవరకు ఉపయోగకరమో చెప్పాలని సవాల్ చేశారు.తుమ్మల నాగేశ్వర్‌రావు ఆల్ పార్టీ మంత్రి. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరి ఆయన మంత్రిగా కొనసాగుతారు" అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, టీడీపీ ప్రభుత్వాల్లో కూడా తుమ్మల మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై ఏర్పాటైన విచారణ కమిషన్ ముందు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అబద్ధాలు చెప్పారన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

## అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి -

## ఒత్తిడి నుంచి ఉపశమనం యోగ సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరి



బాపట్ల జిల్లా ( జనం రిపోర్టర్ ) : బాపట్ల :- బాపట్లలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత క్షీరభావన్నారాయణ స్వామి దేవాలయం ఎదురు రథంబజారులో యోగాంధ్ర కార్యక్రమం.. - కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, అధికారులు - ఉత్సాహంగా యోగాసనాలు వేసిన కలెక్టర్,ఎమ్మెల్యే, అధికారులు- ఆకట్టుకున్న కేర్ ఇన్స్టిట్యూషన్ యోగ విద్యార్థులు విన్యాసాలు- విద్యార్థులు విన్యాసాలను అభినందనలు తెలిపిన కలెక్టర్- అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి - ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగ సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరి : కలెక్టర్ వెంకట మురళి- యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం- యోగ సాధనతో శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పొందవచ్చు- యోగ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి సంపద- యోగ ఒక మతానికి చెందినది కాదు- మన పూర్వీకులు కనిపెట్టిన ఒక గొప్ప యోగ ప్రక్రియ, ఇప్పుడు దేశ సరిహద్దులు దాటింది - 2047వ సంవత్సరానికి ఆరోగ్యాకరమైన,సంపన్నమైన సంతోషకరమైన రాష్ట్రంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం- ఈ నెల 21అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ ఆవరణలో 5వేల మందితో యోగసనాలు.. అందరికీ ఆహ్వానం

## విశాఖ, విచ్చేసిన నారా లోకేష్ ,



విశాఖ పట్నం , ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం పార్టీ, జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ రెండు రోజులు పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ బుద్ధ నాగ జగదీశ్వరరావు నారా లోకేష్ కు శాలువ తో సత్కరిస్తున్న సందర్భంగా తిరిగి అదే శాలువాను నాగ జగదీష్ మెడలో వేసి చేయి చేయి కలిపి ఆనందం వ్యక్తం చేశారు.

## ఎపి ఎంసెట్ ఫలితాల్లో గిరిజన విద్యార్థికి ఉత్తమ ర్యాంకింగ్



రాజవొమ్మంగి, జూన్ 9 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి గోదారి ఆకాష్ వీర ఆదివారం విడుదలైన ఎపి ఎంసెట్ ఫలితాల్లో 1344 ఉత్తమ స్టేట్ ర్యాంకింగ్ సాధించాడు ఈ ర్యాంకింగ్ పట్ల విద్యార్థి తల్లిదండ్రులైన రాంబాబు గంగాభవాని లు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విద్యార్థికి పలువురు అభినందనలు తెలియజేశారు

## రాజధాని అమరావతిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పాతర సీతామహాలక్ష్మి



రాజవొమ్మంగి, జూన్ 9 జనం రిపోర్టర్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఆంధ్రుల మనోభావాలు దెబ్బతినే విధంగా సాక్షి ఛానల్ డిబేట్ లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కృష్ణంరాజు,శ్రీనివాసులు పై కేసు నమోదు చేయాలని రంపచోడవరం జనసేన పార్టీ వీర మహిళ పాతర సీతామహాలక్ష్మి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎంతో చరిత్ర కలిగిన పంచారామాల్లో ప్రసిద్ధిగాంచిన అమరావతిని వేశ్యల రాజధానిగా వ్యాఖ్యానించడం అవమానకరమని ఆ వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని, వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలిపారు. తక్షణమే ఆంధ్ర రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో మహిళలలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దీనిపై టెలికాస్ట్ పుటేజి ఆధారంగా వారిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు

## రాజవొమ్మంగిలో యోగాంధ్ర ర్యాలీ పాల్గొన్న పలు శాఖల ఉన్నతాధికారులు



రాజవొమ్మంగి, జూన్ 9 జనం రిపోర్టర్: యోగాసనాలు వలన మనిషికి శారీరక మానసిక ఆధ్యాత్మిక ప్రశాంతతకు,శరీర దారుఢ్యంకు నిలయమని ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో పలు శాఖల ప్రభుత్వ సిబ్బంది సమక్షంలో సోమవారం గ్రామ పురవీధుల్లో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాసనాల కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించామన్నారు యోగాసనాలు వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు యోగా వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు ఈకార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు,వైద్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణదారతో కుమ్మక్కైపోయిన 21086 529 వార్డు ప్లాన్స్ సెక్రటరీ..

### జీవీఎంసీ ప్లాన్ లేకుండా అక్రమ నిర్మాణం,



విశాఖ ( జనం రిపోర్టర్ ) : జీవీఎంసీ జోన్ 8 పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అక్రమన నిర్మాణాలు వెనకన వార్డు ప్లానింగ్ సెక్రటరీ హస్తము ఉందని మరోసారి రుజువయింది,నిర్మాణం చేసేటప్పుడు జీవీఎంసీ నుంచి ప్లాన్ అప్రూవల్ తెచ్చుకొని నిర్మాణం చేయాలి, లేనిపక్షంలో ఆ యొక్క అక్రమ నిర్మాణం పై తొలగించే విధంగా టౌన్ ప్లానింగ్ విభాగం చర్యలు తీసుకోవాలి కానీ అక్రమ నిర్మాణ లపై అధికారులకు నిర్మాణదారులకు మధ్య వ్యక్తిత్వం చేస్తూ స్వలాభం పొందుతున్న వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు తీరు మారడం లేదు, తద్వారా జీవీఎంసీ ఆదాయానికి భారీ గండి పడుతుంది,జీవీఎంసీ జోన్ 8 పరిధిలో 2186 529 సచివాలయం వార్డ్ ప్లాన్ సెక్రటరీ అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తూ అక్రమ అర్జున చేస్తున్నారని వాళు ళ విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి,సింహాచలం బోసాల దగ్గర సాయి నగర్ లో పాతనిర్మానాన్ని కొంతవరకు పెంచి నిర్మాణం కొనసాగిస్తున్నారు వచ్చినప్పటికీ వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ ఎటువంటి స్పందన లేకుండా పేరుకు మాత్రం స్పాట్ ఫైన్ ఏసి వదిలేశారు నిర్మాణదారుడు మాత్రం అక్రమ నిర్మాణాలు మాత్రం సక్రమంగా చేసుకుంటూ వెళ్తున్నారు, ఇక్కడ ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకపోయినా వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీ రావాల్సిన ఆదాయం మాత్రం వచ్చిందని పలు విమర్శలో వెలువెత్తుతున్నాయి,ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఇస్తున్న జీతానికి తీసుకుంటూ ఇలాంటి అక్కడ నిర్మాణాలపై కుమ్ము కాయలు వేయుట అని పలువురు మేధావులు విశ్లేషకులు భావిస్తున్నారు.

## హనుమకొండ

## గోకుల్ నగర్ జంక్షన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : ప్రజల భద్రత, నగర అభివృద్ధి, సమర్థవంతమైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం..వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాం హనుమకొండ పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే గోకుల్ నగర్ జంక్షన్



అభివృద్ధిపై మరియు అక్కడి మౌలిక సదుపాయాల నిర్వహణపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు, నగర కమిషనర్ శ్రీమతి అశ్విని తనాజీ వాకడే గారు కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు జంక్షన్ ప్రాంతాన్ని, అక్కడి నుంచి రాజాజీ నగర్ వరకు వున్న ప్రధాన రహదారి ఇరువైపులా ప్రవహిస్తున్న డబుల్ డ్రైనేజీలను, వర్షపు కాలంలో నీరు నిలువకుండా చూసే దిశగా సైడ్ డ్రైనేజీల పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలు తరచూ వాహనదారులు, పాదచారులు అధికంగా ఉపయోగించే ఈ ప్రాంతాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని జలమార్గాల్లో ఎక్కడైనా ఆటంకాలు, మురికి నిలిచే ప్రాంతాలు, పాలమైన డబుల్ డ్రైన్లు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రోడ్డు దారి మధ్య భాగంలో లేదా ఇరుకైన మలుపుల వద్ద వాహనాలకు అంతరాయం కలిగించే అంశాలను గుర్తించి వాటిని తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జంక్షన్ అభివృద్ధిలో భాగంగా తగిన విద్యుద్దీపాలు, ఫుట్‌పాత్‌లు, సిగ్నల్ వ్యవస్థలు, చెట్లతో మార్గ సుందరీకరణ, అవసరమైతే వాహనాల రవాణా దిశలు పునఃపరిశీలన వంటి అంశాలపై ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు గౌరవ ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ ఈ.వి శ్రీనివాస్ రావు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బంక సరళ సంపత్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ మరియు నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం గ్రీవెన్స్ కు ఆరు బజ్జీలు నమోదు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, రేపల్లె నందు శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మివారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు ఆర్డీవో రామలక్ష్మి తెలియజేస్తూ 1. రేపల్లె మున్సిపాలిటీ కాపురస్తురాలైన కొక్కిరాల లక్ష్మీ అనువారు తనను వారి తల్లితండ్రుల కార్డు నుండి తొలగించి క్రొత్త రైస్ కార్డు మంజూరు చేయవలసినదిగా %జీఅ%కోరుతూ ఒక అర్జీజగన్2. రేపల్లె మండలం తుమ్మల గ్రామ కాపరస్తులైన ముత్తిరెడ్డి శివ నాగ పార్వతి అనువారు వారి భర్త చనిపోయినందున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు చేయవలసిందిగా ఒక అర్జీ 3. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామ కాపు రస్తులైన కోడూరు వెంకటేశ్వరరావు అనువారు తనకు %ూవీ% విశ్వకర్మ ట్రైనింగ్ నందు ట్రైనింగ్ పూర్తి చేసి ఉన్నానని సదరు ట్రైనింగ్ నందు కార్పెంటర్ పనికి సంబంధించిన పనిముట్లు అందచేయుట జరగలేదని కావున సదరు సమస్యనుపరిష్కరించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 4. చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామ కాపరస్తులైన గౌరీ దేవి జేమ్స్ అనువారు గు ల్లపల్లి గ్రామంలో తనకు గల 13 1/2 సెంట్లు భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 5. రేపల్లె మున్సిపాలిటీ నుండి వ్యాకరణం పుష్పావతి అనువారు రేపల్లె మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్అయిన వేణు అనే వ్యక్తి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 6. రేపల్లె మున్సిపాలిటీ నుండి తాళ్లూరు ప్రమీల రాణి అనువారు వారికి నగరం మండలం అల్లపరు గ్రామంలో భూమి కలగని సదరు భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం ఆరు అర్జీలు వచ్చినవని తెలియ చేసినారు ఈ అర్జీలను ఆ శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ప్రజా సంకల్ప వేదిక గుంటూరు జిల్లా అధ్యక్షులు గా మరియు రాష్ట్ర అవినీతి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అన్నంగి వేణుగోపాల్ నియామకం.








గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ప్రజా సంకల్ప వేదిక గుంటూరు జిల్లా అధ్యక్షులు గా అన్నంగి వేణుగోపాల్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అందజేశారు. విజయవాడ లో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని అన్నీ జిల్లాలకు అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా అధ్యక్షులు గా అన్నంగి వేణుగోపాల్ ను నియమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అదే విధంగా ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను ఆయన ప్రకటించారు. వీరి పదవీకాలం రెండు సంవత్సరముల పాటు కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేస్తామన్నారు.అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మరియు గుంటూరు జిల్లా ప్రజా సంకల్ప వేదిక జిల్లా అధ్యక్షులు గా నియమితులైన వేణుగోపాల్ మాట్లాడుతూ ఇంతటి బాధ్యతలను తనపై నమ్మకంతో అప్పగించిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయిరెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పరిధిలో అవినీతిని నిర్మూలించేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని వేణుగోపాల్ పేర్కొన్నారు.ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర స్థాయిలో అన్నీ జిల్లాలలోతొమ్మిది రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు తెలియచేశారు. ఆ కమిటీ లు ఈ క్రింద విధంగా ఉన్నాయి. 1) ఆర్.టి.ఐ కమిటీ. 2) మానవ హక్కుల పరిరక్షణ కమిటీ. 3) అవినీతి నిరోధక కమిటీ. 4) ప్రజా సమస్యల పరిష్కార కమిటీ5) సోషల్ మీడియా కమిటీ6) మహిళా సాధికార కమిటీ7) మీడియా జర్నలిజం కమిటీ8) న్యాయ కమిటీ9) ప్రజా చైతన్య కమిటీ.

## ఎన్టీఆర్ కాలనీ

## (జగనన్న) కాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి



రేపల్లె... ( జనం రిపోర్టర్ ) : .1000 కుటుంబాలు నివాసం ఉంటున్న పీఎంవై ఎన్టీఆర్ నగర్ లో కొత్త రేషన్ షాపు ఏర్పాటు చేయాలి...అప్పటి వరకు తాత్కాలికంగా ఏదో ఒక షాప్ డీలర్ ద్వారా ఎన్టీఆర్ నగర్ నందు స్థానికంగా రేషన్ అందించాలి... సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్....లి గ్రీవెన్స్ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయం వద్ద నూతన రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజలకు అందుబాటులో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని నినాదాలు చేసి అనంతరం తాహసిల్దార్ ఎం.శ్రీనివాసరావు గారు వినతిపత్రం ఇవ్వడం జరిగింది....ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ ఎండియు వాహనాలు రద్దు వల్ల పట్టణంలో నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ నగర్ లో నివాసం ఉంటున్న ప్రజలకు రేషన్ తీసుకోవటానికి షాప్ లేకపోవడంతో ఇంతకుముందు నివాసం ఉంటున్న వార్డులా పరిధిలో అంటే పట్టణంలో మొత్తం28 వార్డుల్లోని వారు పట్టణంలో వాళ్ల గతంలో నివసించిన వార్డులో పరిధిలోకి వెళ్లి వివిధ షాపుల వద్ద వాళ్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న చోటికి వెళ్లి రేషన్ తెచ్చుకోవడం ఇబ్బందిగా మారింది, ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఎక్కువవుతున్నాయి, 65 సంలు దాటి వృద్ధాప్యంలో ఉన్నవాళ్లకి కూడా స్థానికంగా రేషన్ కార్డు కలిగి ఉన్న వార్డులో నివాసం ఉండటం లేదని డీలర్లు ఇళ్లకు తీసుకువచ్చి రేషన్ అందించడం లేదు,దీనితోటి కార్డు కలిగి ఉన్న షాపు వద్దకు వృద్ధులు కూడా వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.కావున 1000 కుటుంబాలు నివాసం ఉంటున్నా నేపథ్యంలో పట్టణంలో వివిధ రేషన్ షాపుల వద్ద రేషన్ కార్డు కలిగి ఉండి ప్రస్తుతం పీఎంఓ ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ)లో నివాసం ఉంటున్న రేషన్ కార్డు దారులు పూర్తి వివరాలు సేకరించి వాటి ఆధారంగా నూతనంగా రేషన్ షాపు పీఎంవై ఎన్టీఆర్ నగర్ నందు ఏర్పాటు చేయాలని అన్నారు,పేద కుటుంబాలకు అందుబాటులో రేషన్ షాప్ ఉంచాలని పట్టణ అభివృద్ధిలో భాగంగా నూతనంగా ప్రజల నివాసం ఉంటున్న ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాపు అందుబాటులో తీసుకురావడానికి ప్రజా ప్రతినిధులు, మరియు అధికార యంత్రాంగం పూనుకోవాలని అన్నారు, స్పందించిన తహసిల్దార్ గారు ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా రేషన్ అందించేలాగా ఏర్పాటు చేస్తామని పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి కొత్త రేషన్ షాప్ ఏర్పాటు అవకాశాలను నిబంధనలు మేరకు ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నిస్తామన్నారూ.ఈ కార్యక్రమంలో పిఎంఓ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వీ.ధనమ్మ, సహాయ కార్యదర్శి కే నాంచారమ్మ కమిటీ నాయకులు శ్రీనివాసరావు,కె. వీరాంజనేయులు,సుధా దేవి,గౌసే తదితరులు పాల్గొన్నారు...

## టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

### వనపర్తి జిల్లా కోశాధికారి సి. రాజు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండల కేంద్రంలోని మాస్ లైన్ కార్యాలయ ఆవరణలో ఈనెల 11న జరిగే టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి సిరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన పట్టణంలోని మాస్ లైన్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.జూన్11 బుధవారం అమరచింత మండల కేంద్రంలో జరిగే టి యు సి ఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) వనపర్తి జిల్లా ప్రథమ మహాసభ లు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలకు జిల్లా జిల్లా లోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. .ఈసందర్భంగా రాజు, పార్టీ మండల కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 15 రంగాలలో కార్మికుల్ని కూడగట్టి కార్మిక సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తుంది, కార్మిక వర్గ హక్కుల కోసం రాజి లేని పోరాటాలు చేస్తూ ఉన్న సంఘంమన సంఘం కాబట్టి జూన్ 11న ఉద్యమాలకు పురిటి గడ్డ అమరచింత అలాంటి అమరచింత పట్టణంలో జరిగే మహాసభలకు భవన, బీడీ, , మున్సిపల్, కేజీబీవీ, మార్కెట్, రైస్ మిల్, మధ్యాహ్నం భోజనం, మిషన్ భగీరథ,వెల్డింగ్ తదితర రంగాలలో పని చేస్తున్నకార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీపీపీ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఏ సామెలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కురుమన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి మస్లామని, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జిలాని పాల్గొన్నారు.

## యోగా సాధన ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనంలి




. రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రతి ఒక్కరూ మానసికంగా, ఆరోగ్యంగా, దృఢత్వం.. నిత్యం ఉద్యోగ ఒత్తిడికి లోనయ్యే అధికారులకు యోగా ఎంతో అవసరమని నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు తెలియజేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని సోమవారం నిజాంపట్నం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెలరోజులపాటు జరిగే ఈ"యోగేంద్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగాను నిత్య కృతం చేసుకోవాలని ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. యోగ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి సంపద యోగ ఒక మతానికి చెందినది కాదు మన పూర్వీకులు కనిపెట్టిన ఒక గొప్ప యోగా ప్రక్రియ ఇప్పుడు దేశ సరిహద్దులు దాటిందన్నారు. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన రాష్ట్రంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో యోగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా పోలేరమ్మ, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్టీసీ వన్ డిపో కమిటీ సభ్యులు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఎర్ర అమరేందర్ ఆర్టీసీ డ్రైవర్ వరంగల్ 1 డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ రీజినల్ కమిటీ మెంబర్ వారి తండ్రిగారైన ఎర్ర రామయ్య ఈరోజు స్వర్గస్తులుఅయినారు ఈ విషయాన్ని తెలుసుకున్న ఆర్ టి సి వన్ డిపోకు చెందిన తోటి ఆర్టీసీ డ్రైవర్లు ఈ సందర్భంగా ఈరోజు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మెంబర్, జోనల్ కమిటీ కన్వీనర్ , రీజినల్ కమిటీ మరియు డిపో కమిటీ సభ్యులు ఎర్ర రామయ్య మృతదేహానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఎర్ర అమరేందర్ వారి కుటుంబానికి రాష్ట్ర కమిటీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బట్టు స్వామి, గడ్డం తిరుపతి, రుద్రారపు కుమారస్వామి, రాజారపు మొగిలి,జన్ను బిక్షపతి,టంగుటూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# కిట్స్ వరంగల్ క్యాంపస్ లోని ఇండోర్ స్టేడియంలో బాలురు, బాలికలు వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ఘనంగా ప్రారంభం



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బిఎటీ బ్యాట్ కి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ డబ్ల్యుడిబిఎ 2025 జూన్ 9 నుండి 11 వరకు మూడు రోజుల పాటు బాలురు,బాలికలు, పురుషులు మహిళల కోసం వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ను కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ కిట్స్ డబ్ల్యు క్యాంపస్ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించ బడును అని వైస్ ప్రెసిడెంట్ బ్యాట్, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ మరియు కిట్స్ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.పింగిలి.రమేష్ రెడ్డి ప్రకటించారు.ఈరోజు, దీనిని ముఖ్య అతిథి,కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి పాల్గొన్న కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ ఒక డైనమిక్ మరియు ఆరోగ్యకరమైన క్రీడ అని అన్నారు.ఇది కొన్ని నొప్పిలేని నియమాలతో కూడిన అత్యంత ప్రేరణాత్మక మరియు ఉత్సాహభరితమైన ఆట. బ్యాడ్మింటన్ ఆట గుండె కండరాలను బలపరుస్తుంది, రక్తప్రసరణనుమెరుగుపరుస్తుందిమరియు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది మరియు యువతలో గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆటలలో పాల్గొనడం చాలా ముఖ్యం కానీ ఓడిపోవడం లేదా గెలవడం ముఖ్యం కాదు. ఆటలు మరియు క్రీడలు వ్యూహాత్మకంగా కలిసి ఉంటాయి.విద్యార్థులు తమ చదువు సమయంలో గణనీయంగా ప్రయోజనం పొందుతారు.అవి దృష్టి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు జట్టుకృషిని మెరుగుపరచడం ద్వారా అభ్యాసం,గెలిచే సామర్థ్యాలు నైపుణ్యాలను మరియు విద్యా పనితీరును మెరుగుపరుస్తాయి.ఆటలు మరియు క్రీడలు వినోదాన్ని అందిస్తాయి,ఒత్తిడిని నిర్మూలిస్తాయి మరియు కొత్త భావనలను నేర్చుకోవడానికి మరియు అన్వేషించడానికి ఆకర్షణీయమైన మార్గాన్ని అందిస్తాయి, చివరికి చక్కటి విద్యకు దోహదపడతాయని అని ఆయన సగర్వంగా తెలిపి ముగించారు.ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ బిఎటి, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కిట్స్ వరంగల్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ సైప్రస్ జూనియర్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్-2025 లో శౌర్య కిరణ్ రజత పతకం గెలుచుకున్నందుకు మరియు కీర్తి మంచాల ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని,ఈ మూడు రోజులలో 26 రకాల ఆటలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలు తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగే రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు.ఈ పోటీలు అండర్-11,అండర్-13, అండర్-15, అండర్-17 మరియు అండర్-19 బాలురు, బాలికలు, పురుషులు మరియు మహిళలు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 170 మంది క్రీడాకారులు టోర్నీలో చురుకుగా పాల్గొన్నారు అని సగర్వంగా తెలిపారు. ఈ ప్రారంభోత్స వకార్యక్రమంలో డబ్ల్యుడిబిఎ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్ అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ టోర్నమెంట్లలో పతకాలు సాధించడం ద్వారా పేరు మరియు కీర్తిని సంపాదించినందుకు వరంగల్ బ్యాడ్మింటన్ ఆటగాళ్లను ఆయన ప్రశంసించారు. ప్రస్తుత విద్యావ్యవస్థకు ఆటలు మరియు క్రీడలు నేటి అవసరం మరియు ఇది ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి దారితీస్తోంది. ప్రతి క్రీడాకారునికి పోరాట పటిమ తప్పనిసరి అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఎ కోశాధికారి డి.నాగకిషన్, డబ్ల్యుడిబిఎ వైస్ ప్రెసిడెంట్, డా.ఎన్.మోహన్ రావు, కిట్స్ వరంగల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, జీ కిషోర్, భాస్కర్, కృష్ణవేణి, ఎం. శైలజ, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, 210 మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మామిడి తోటల పెంపకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన





అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించి రైతులు అధిక లాభాలు పొందేందుకు అనేక మార్గాలు ఉన్నాయని శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ రాజేందర్ రెడ్డి అన్నారు. వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అమరచింత మునిసిపాలిటీ, చంద్ర నాయక్ తండాలో రైతుల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు చెరుకు మామిడి వివిధ రకాల పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సుదీర్ఘంగా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ రమ్య జాతీయ ఇస్తా హైదరాబాద్, ప్రియా నీకు కంపెనీ ఫామ్ ఏరియా మేనేజర్ బాల ప్రకాష్ గౌడ్, సతీష్ రైతుల సందేహాలకు సమాధానం చెప్పారు. రైతులు సాగు చేసుకుంటే ఎన్నో రకాలైన లోన్లు రాయితీలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్ ,నందకిషోర్, రైతులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో ఇంద్రమ్మ లబ్ధిదారులకు ముగ్గుపోసి కొబ్బరికాయ కొట్టిన కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వర్ధన్నపేట శాసనసభ సభ్యులు అభివృద్ధి ప్రదాత విశ్వంత్ ఐపీఎస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఇళ్ల స్థలాలలో ఈరోజు ముగ్గు పోసి,కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్ల తిరుపతి, హసన్పర్తి బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, హసన్పర్తి మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అన్వర్ ఖాన్, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి,నాగారం బీసీ సెల్ అధ్యక్షులు మాదం దేవేందర్, నాగారం గ్రామ పార్టీ బూత్ లీడర్ మల్లాడి లింగారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి తోట రమేష్, నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సందరాజు సంతోష్, బండారి మొగిలి కుక్కముడి కుమార్, బైరి సునీల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అద్దె చెల్లించలేదని ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసిన యజమాని

## కొత్త భవనంలోకి కార్యాలయాన్ని తరలించిన అధికారులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి అద్దె చెల్లించలేదని ఇంటి యజమాని సోమవారం తాళం వేశారు. దీంతో ఎంపీడీవో తో సహా సిబ్బంది బయట ఉండి పోవాల్సి వచ్చింది. యజమాని సురేందర్ తనకు ఐదు నెలల బకాయి 70,000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయంలో సిబ్బంది వెళ్లకుండా తాళం వేశాడు. ఎంపీడీవో చెన్నమ్మ ఇంటి యజమానితో సంప్రదింపులు జరిపారు కొద్దిసేపు వాగ్వివాదం అనంతరం సురేందర్ తనకు అద్దె చెల్లించేందుకు ఎంపిడివోతో హామీ తీసుకొని తాళం తెరిచాడు. కొత్త భవనంలోకి ఎంపీడీవో కార్యాలయాన్ని తరలించిన అధికారులుఅమరచింత పట్టణంలోని ఉర్దూ మీడియం లో ఒక భాగం నూతన ఎంపీడీవో కార్యాలయానికి అధికారులు స్కూల్ పాఠశాల కమిటీ నాయకులతో ఇప్పటికే తీసుకొని సిద్ధం చేశారు. కార్యాలయ ప్రారంభోత్సవం అనివార్య కారణాలవల్ల రెండుసార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎంపీడీవో కార్యాలయ అద్దె విషయంలో యజమాని సురేందర్, అతని తండ్రి గంగాధర్ బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పరిపాలనలో పలుమార్లు తాళాలు వేస్తూ వచ్చారు. వివాదం ఉండడంతో అధికారులు అద్దె భవనంలోని ఫర్నిచర్ ను కొత్త కార్యాలయం లోకి తరలించారు. నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో చిన్నమ్మ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తెలిపారు.



# యోగ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ దాసరి సునిత




బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : యోగా అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత తాహసిల్దార్ పుణ్యవతి ఎంపీడీవో సల్మాన్ పాల్గొన్నారు. బుక్కరాయ సముద్రం గ్రామ పంచాయతీ యందు యోగ అవగాహన ర్యాలీ స్థానిక వెలుగు ఆఫీస్ నుండి ఎస్ బి ఐ బ్యాంకు వరకు నిర్వహించారు. ఈ ర్యాలీ లో భాగంగా ప్రజలకు యోగ యొక్క ప్రాముఖ్యత స్లొగన్స్ ద్వారా తెలిపారు. మానవహారం పాటించి ప్రజలకు యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు,. సదా శివ డిప్యూటీ తహసీల్దార్ , వెలుగు , ఉపాధి హామి పథకం ఏ పీ ఓ నారాయణస్వామి సుజాత పంచాయతీ కార్యదర్శి శ్రీ పెద్ద శ్రీనివాసులు మండల తెదేపా నాయకులు నారాయణ స్వామి , రవీంద్ర కదిరిప్ప మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు,పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళా సెక్రటరీ గుడిపల్లి వాణి ఆధ్వర్యంలో సాక్షి దినపత్రిక కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మొహమ్మద్ నసీర్ గారి ఆదేశాల మేరకు అమరావతి రాజధాని మరియు అమరావతి రాజధాని ప్రాంత మహిళల వ్యక్తిత్వాలపై అసభ్యకరంగా చర్చ జరిపినటువంటి సాక్షి ఛానల్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు మరియు ప్యానల్ సభ్యుడు కృష్ణంరాజు, సాక్షి దినపత్రికను ఫోటోలను దగ్ధం చేసిన తెలుగు మహిళలు. అరండల్ పేట 6/1 సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ గుడిపల్లి వాణి, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దాసరి జ్యోతి,తెనాలి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు పరుచూరి రమ్య,పద్మ,లోకేశ్వరి,మోనిక,కుమారి,హసినా,రాధిక మరియు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 09. వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరం లో రామగుండం ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆద్వర్యంలో రక్తదాన శిబిర నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఈ సంధర్భంగా 30 మంది రక్తదానం చేశారు . రక్త దానం చేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్



శంకర్ రావు తో పాటు మున్సిపల్ సిబ్బంది చంద్రా రెడ్డి , శంకర్ స్వామి , సాయిరాం , రాజ్ కుమార్ , రవితేజ , శ్రీ పాల్ , కిరణ్ , యుగాంత్ , శ్రావణ్ , మధు , శ్రీ కాంత్ , కోటయ్య , సత్యనారాయణ తో పాటు కాంట్రాక్టర్లు గంగరాజు , తేజ , మెరుగు రాజేష్ , పాత్రికేయులు వాసు ఉన్నారు.రక్తదానం చేసిన వారిని అదనపు జిల్లా కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ అభినందించడం తో పాటు ప్రశంశా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అమూల్ , స్వాతి , స్టాఫ్ నర్స్ సాయి వర్షిణి , లాబ్ టెక్నీషియన్ రాజు, తడితరులు పాల్గొన్నారు.



# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి...- అదనపు కలెక్టర్ డి.వేణు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 09. ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.



రామగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన ఖతీజా బేగం సింగరేణి భూసేకరణ కింద సర్వే నెంబర్ 207 లో ఉన్న తన కోల్పోయిన భూమికి అవార్డు రాలేదని, జాయింట్ సర్వే చేయించి అవార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ జి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం భోజం పేట గ్రామానికి చెందిన కే.సాయి కృష్ణ తన తండ్రి కే.రమేష్ 2019 సంవత్సరంలో మరణించాడని, తన తండ్రి పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి తనకు బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన టి.ఎం.మల్లయ్య కుమారులు స్వామి, మల్లేష్ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే దారిని కబ్జా చేస్తే తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకో తహసిల్దార్ కు రాస్తూ వెంటనే విచారించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి....

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 09. యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం రామగుండం (గోదావరిఖని)లోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ మాసం నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140 మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని, రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అగ్ని వీర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గత 2 నెలలుగా శిక్షణ శిబిరంలో అలవర్చుకున్న క్రమ శిక్షణ జీవితంలో కొనసాగించాలని కలెక్టర్ యువతకు సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్ష లో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ ప్రవీణ్ చౌహన్, రామగుండం ఏసిపి ఎం రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## వై ఆర్ సి మిగులు భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సిపిఎంఎల్ వినోద్ మిశ్రాల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్




ఏలేశ్వరం, జూన్ 09, ( జనం రిపోర్టర్):-పేదలకు ఇళ్ల స్థలాలు కోరుతూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కుశరాజుకి వినతిపత్రం అందజేశారు.ఏలేరు ప్రాజెక్టు మిగులు భూమి 9 ఎకరాల 19 సెంట్లు భూమిని పేదలకు ఇవ్వాలని కోరుతూ 2017 సంవత్సరంలో కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో 260 మంది లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ నేపథ్యంలో 2022 హై కోర్టు ఉత్తర్వులు ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని




హైకోర్టు ఆదేశాలు జారీచేసినా,అప్పటి వైసిపి ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూముల్లో 62 మంది లబ్ధిదారులకు మాత్రమే ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని కొసిరెడ్డి గణేష్ అన్నారు.మిగిలిన వారితో పాటు అర్హులైన ప్రజలకు హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ వై ఆర్ సి స్థలంలో ప్రస్తుత ప్రభుత్వం సూచనల మేరకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున కేటాయించాలని స్థానిక తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు.పేదలకు న్యాయం జరగని ఎడల సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రాపార్టీ తరపున అర్హులైన వారికి మా సమక్షంలోనే ఆ స్థలంలో స్థలాలను కేటాయించి పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గండేటి నాగమణి,గుమ్మడి పాదాలమ్మ,కందుల వరలక్ష్మి,వడ్డాది గంగాభవాని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనంద్ పాల్,ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు కందుల కృపాప్రసాద్,కందుల క్రాంతి,గూనాపు సాయి,కొంతం రాజు,సందక ప్రసాద్,కరోతు శ్రీను,అంకంరెడ్డి రాజా,వడ్డాది గంగాభవాని,తిర్రి గంగాభవాని,ఆలేటి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ( జనం రిపోర్టర్ ): ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో



అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు, లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

## జూన్ 30 వరకు రేషన్ గడువు పొడిగింపు....

# అదనపు కలెక్టర్ డి.వేణు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 07. రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు, ప్రజా పంపిణీ బియ్యం జూన్ మాసంలో మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేస్తున్నందున గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని, లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి.....

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క).....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 09. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న. పాఠశాలలో పునః



ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ, మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని, ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని, బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని, స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని, తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని, 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న 4 వేల జతల కుట్టు పనులు రేపటి వరకు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు బేస్మెంట్ స్థాయికి చేరుకున్నాయని, నవంబర్ 19 నాటికి వీటిని పూర్తి చేస్తామని, పెద్దపల్లి టౌన్ మధ్యలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు భూమి గుర్తించామని, హెచ్.పి.సి.ఎల్ ఫిజిబుల్ రిపోర్ట్ రాగానే ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభంలోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: జూన్ 9 (జనం రిపోర్టర్)వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి బడిబాట, పాఠశాలలో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందుబాటు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, సౌర విద్యుత్తు ప్లాంట్ల గ్రౌండింగ్, పెట్రోల్ పంపులు ఏర్పాటు, అర్హత ఉన్న మహిళలందరిని స్వయం సహాయక సంఘాల్లోకి చేర్చుకోవడంతో పాటు కొత్తగా ఎంపికైన గ్రూప్ నాయకులకు జిల్లా స్థాయిలో శిక్షణ, అంగవైకల్యం కలిగిన వారి నిర్ధారణ నిమిత్తం సదరం/యుడిఐ కింద మూల్యాంకనం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి,




మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చేపట్టాల్సిన విధివిధానాలపై పలు సూచనలు , సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, మహిళా శక్తి భవన నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటుపై కలెక్టర్ వివరిస్తూ...జిల్లాలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు 65 వేల యూనిఫాంలు అవసరం ఉందని ఇప్పటికే 61 వేల యూనిఫాంలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.మిగతావి పాఠశాల పునఃప్రారంభం లోపు పూర్తి చేసి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మహిళా సాధికారత కోసం మహిళలను ప్రోత్సహించే దిశగా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్



వేలేరుపాడు:(జనం రిపోర్టర్) : ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వేలేరుపాడు మండలానికి చెందిన ఐదుగురు విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ వరించాయి,సోమవారం నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి విద్యార్థులు ఈ అవార్డులను నాదేండ్ల, మనోహర్ చేతుల మీదుగా అందుకున్నారు,ఈ అవార్డులలో 20వేల నగదుతో పాటు మెడల్, ప్రశంసా పత్రం అందించారు,వారిలో వేలేరుపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి రంకిరెడ్డి, హర్షవర్ధన్ , కర్నాటి.భావన శరణ్య అవార్డులను స్వీకరించగా, భూదేవిపేట కేజీబీవీ స్కూల్ నుండి మోదుగు, పరిమళ, మాగంటి. జాహ్నవి కు అవార్డులు రాగా, శివకాశీపురం టిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల నుండి వేట్ల,పూజిత అవార్డులను అందుకున్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ఆర్టీసి చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ కే, వెట్రి సెల్వి పాల్గొన్నారు.

## పాలకొల్లు మేడపాడు

## గౌరవ సభ్యుల తరపున పొదిలిలో అన్నదాన సేవా కార్యక్రమం



పొదిలి (జనం రిపోర్టర్) : ఈ రోజు పాలకొల్లు ప్రాంతం మేడపాడు కి చెందిన హెూప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ ఓదూరి వెంకటేశ్వరరావు గారు మరియు శ్రీమతి అన్నపూర్ణ గారు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా, కుటుంబ సభ్యుల ఆధ్యత్యంలో సౌహృదయతతో కూడిన సేవా కార్యక్రమం నిర్వహించబడింది.కుమార్తెలు సత్యకుమారి గారు మరియు మంగతాయారు గారు, కుమారుడు క్రిష్ణాజీ గారు మరియు ఇతర కుటుంబ సభ్యులు ఈ శుభదినాన్ని మరింత సార్థకతతో జరుపుకోవాలన్న మంచి సంకల్పంతో, నలుగురు నిరుపేదలకు భోజనం అందించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమాన్ని హెూప్ ఫౌండేషన్ ద్వారా, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించబడింది. ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ పరిసరాల్లో తిరుగుతున్న అనేక నిరుపేదలకు స్వచ్ఛమైన మరియు గుణవంతమైన భోజనం అందించడమైనది.ఈ భోజనాన్ని స్వీకరించిన వారు ఎంతో ఆనందంతో "భోజనం అందించిన వారు చల్లగా ఉండాలి" అంటూ కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీర్వదించడం జరిగింది.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరో దాతలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఆశిద్దాం. ఓదూరి కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు!

## అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 09. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాల తక్కల్లపల్లి గ్రామంలో ఆదివారం రోజున సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం నగేష్ అధ్యక్షతన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ అధ్యక్షులు గాలిపెల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే దంపతులు, సమతా సైనిక దళ్ నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నుద్దేశించి మాట్లాడుతూ, అంబేద్కర్ చిన్ననాటి నుండే చదువుపై మక్కువ కలిగి ఉన్నారని, ఆయనకు చదువు అంటే ఎంతో ఇష్టం, ఆయన చదువును ఒక సాధనంగా భావించి సమాజంలో మార్పు తీసుకురావాలని చూశారని తెలిపారు. అంబేద్కర్ చిన్ననాటి నుండి చదువుపై ఉన్న మక్కువ ఆయనకు ఉన్నత విద్యను అభ్యసించేలా చేసిందని, ఆయన తర్వాత ఒక గొప్ప మేధావి, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్తగా ఎదిగారని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని అవమానంలో వచ్చినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువును వదల లేదన్నారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ 18 డిగ్రీలు పూర్తి చేసుకొని ప్రపంచంలోనే గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదిగారని కొనియాడారు. ఆయన ఇచ్చిన రాజ్యాంగం ద్వారానే మనమంతా స్వేచ్ఛ సమానత్వంతో బ్రతుకుతున్నామని తెలిపారు.అనగారిన వర్గాలు, మహిళలు నడివీధిలో తిరుగుతున్నామంటే అంబేద్కర్ ఇచ్చిన భిక్షనే అని అన్నారు. అంబేద్కర్ వెనుక రమాబాయి కృషి ఎంతో ఉందని, అమ్మ రమాబాయి త్యాగం గొప్పదని అన్నారు. వారి స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలిపెల్లి శ్రీశైలం , ఆలయ ఫౌండేషన్ సీఈవో రాజేందర్, విగ్రహ దాత ఆసంపల్లి శ్రీనివాసు, శిలాఫలక దాత ఆరుముళ్ళ శ్రీనివాస్, మాదిగ మిత్ర మండలి ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జే బీ రాజు, బిఎస్పి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నేతకాని మహర్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, దుర్గం కుమార్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ సభ్యులు రెడ్డపాక రాములు, గాలిపల్లి వెంకటస్వామి, కాంపల్లి రాజలింగు, ఎస్ తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచ్ ముక్కెర రాజకుమారి -శ్రీనివాస్ ,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు దాదామా, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, సెక్రటరీ కామెర మల్లేష్, గాయనీ కామెర పద్మ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమ్మ పరివార్ ఆశ్రమానికి 10వేల రూపాయల నిత్యావసర సరుకులు అందజేత...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 09. గోదావరిఖని విట్టల్ నగర్ లోని అమ్మ పరివార్ ఆశ్రమానికి, అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిత్య అన్నదాన సేవా కార్యక్రమాలకు మద్దతుగా, ప్రస్తుత యు.ఎస్ వాస్తవ్యులు, అన్నదమ్ములు, హజార్ సయ్యద్, ఉదయ్ రాగిరెడ్డి, ముజాఫిర్ సయ్యద్ లు కలిసి వారి యొక్క గొప్ప మనసుతో 10వేల విలువ గల నిత్యావసర సరుకులను, అమ్మ పరివార్ దాత మీసాల సతీష్ కుమార్, మీసాల కళ్యాణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆశ్రమ నిర్వాహకులు నాగరాజుకి అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగరాజు మాట్లాడుతూ, అమ్మ పరివార్ చేస్తున్న సేవలకు వారి యొక్క తోడ్పాటు లభించడం సంతోషదాయకమని, ఇదేవిధంగా వారి యొక్క సహాయ సహకారాలు, అమ్మ పరివార్ కి ఎల్లవేళలా అందాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు



## వార్డులవిభజనలోలోపించిన పారదర్శకత వెంటనే సవరించాలని డిమాండ్

### నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన ఎం సిపిఐ (యు) నాయకులు



వరంగల్ (జనం రిపోర్టర్) నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల విభజన లో పారదర్శకత పూర్తిగా లోపించిందని ఎం సిపిఐ( యు) నాయకులు కన్నం వెంకన్న , వంగల రాగ సుధా , కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు . ఈ సందర్భంగా 9-6-2025 న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు . ఇటీవల కొన్ని గ్రామాలను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయగా , ఆ గ్రామాల ఓటర్లను రెండు ,మూడు వార్డుల్లో వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు . గ్రామాల విలీనం తో ఒకవైపు ప్రజలు ఉపాధి కోల్పోగా ,ఇది చాలదన్నట్టు ప్రజలను మరింత అస్థిరపరిచేందుకు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు .అదే రకంగా పట్టణంలోని జ్యోతిబాసు నగర్ , కారల్ మార్క్స్ కాలనీలో చాలా ఏళ్లుగా సమస్యలు వెంటాడుతున్నాయని ఈ సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు ఘోర వైఫల్యం చెందారన్నారు .ఇప్పటికైనా కాలనీలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు . లేనిపక్షంలో దశలవారి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ , పట్టణ నాయకులు భైరబోయిన నరసయ్య ,బెజ్జంకి పుష్పనీలా , జన్ను విజయ తదితరులు పాల్గొన్నారు .

# అభివృద్ధికి ఆద్యుడు మంత్రి అనగాని సంవత్సర కాలంలో రూ.400 కోట్ల అభివృద్ధి పనులు

### అభివృద్ధిపై నియోజకవర్గ ప్రజల ప్రశంసలు

రేపల్లె (జనం రిపోర్టర్)అనగాని అంటే అభివృద్ధి...నియోజకవర్గ ప్రజలకు ఆయన ఒక భరోసా. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తన ప్రధాన కర్తవ్యం అని భావించి అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఆద్యుడు. వరుసగా మూడుసార్లు రేపల్లె నియోజకవర్గం శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజలు మన్ననలు పొందారు. 2014 ఎన్నికల్లో తొలి సారి శాసనసభ్యునిగా ఎన్నికై అప్పటివరకు నియోజకవర్గానికి ఎవ్వరూ చేయని అభివృద్ధిని పరిచయం చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించి ప్రతిపక్షంలో నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి చేశారు. 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించి రెవెన్యూ మంత్రిగా సేవలందిస్తున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నేటి వరకు సుమారు రూ.400 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధికి బాటలు వేశారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులుగా భావించి, పాలనలో పారదర్శకత, సంక్షేమంలో న్యాయబద్ధత, ప్రజలతో చక్కటి మమకారం కలిగి ఉండటం మంత్రి అనగాని సత్య ప్రసాద్ నాయకత్వ లక్షణాలుగా నిలుస్తున్నాయి. మంత్రిగా ఏడాది కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని పరిశీలిస్తే నియోజకవర్గంలో 395 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎప్ కింద రూ.5.32 కోట్ల రూపాయల పంపిణీ చేశారు. ఎస్ సి బాలికల హాస్టల్ ఆధునికీకరణకు రూ.50 లక్షలు, బీసీ బాలుర హాస్టల్ ఆధునికీకరణకు 10 లక్షలు నిధులు కేటాయించారు.రూ కోటి 45 లక్షల ఎంపీ నిధులతో సిసి రహదారులు, కమ్యూనిటి హాల్స్ నిర్మాణ పనులు ప్రారంభించారు. పల్లె పండుగ కింద నియోజకవర్గంలో సుమారు రూ.52 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణ పనులు జరుగుచుండగా, రూ.9 కోట్ల రూపాయలతో 450 గోకులం షెడ్లు నిర్మించారు. గ్రామాలలో ఇంటింటికి రక్షిత తాగునీరు అందించేందుకు రూ.31 కోట్ల రూపాయలతో జలజీవన్ మిషన్ పనులను చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రూ .85 కోట్ల రూపాయలతో దిండి అక్వా పార్క్ నిర్మాణానికి నిధులు కేటాయించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల రైతులకు భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ ఆక్విడేట్ రూ.10 కోట్ల 75 లక్షల రూపాయలతో పనులు జరుగుచున్నవి. పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి రూ 4 కోట్లు నిధులు, రూ.3 కోట్ల 50 లక్షలతో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనులు చేపట్టారు. సంక్షేమానికి సంబంధించి రూ.14.60 కోట్లతో 7,304 మంది మత్స్యకారులకు భరోసా అందజేశారు. రూ 130.60 కోట్ల రూపాయలు 592 మంది డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు చేశారు. నియోజకవర్గంలో 42,696 మందికి ప్రతి నెల రూ.18 కోట్ల 65లక్షల రూపాయలు సామాజిక పింఛన్లు అందిస్తున్నారు ఇంటి నిర్మాణానికి సంబంధించి 1049 మందికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద రూ.2,43,46,837 రూపాయలు వారి అకౌంట్ల నందు జమ చేశారు. నియోజకవర్గంలో పేదల సంక్షేమంతో పాటు రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి ప్రాజెక్టులు, మెరుగైన విద్య, వైద్య సేవలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. రైతులకు విత్తన కేంద్రాలు, యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ హబ్‌లు వంటి అనేక కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చక్కని ప్రణాళికలతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అభివృద్ధి పథంలో ఆయన వేసిన అడుగులు రాబోయే కాలంలో నియోజకవర్గ చరిత్రలో మైలురాయిలుగా నిలుస్తాయని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇది నా ఒక్కరి విజయం కాదు ప్రజల సహకారంతో సాధించిన విజయం. నా కుటుంబ సభ్యులైన నియోజకవర్గ ప్రజల విశ్వాసం. సాహసం దీని వెనక ఉంది. అభివృద్ధి తాలూకు ప్రయాణం కొనసాగుతుంది. ప్రజలు బాగుండాలి అన్నదే నా ఆశయం.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.



## పి.జి.ఆర్.ఎస్. లో అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన మీద ఫిర్యాదు చేసిన సయ్యద్. అమీర్ హంజా..



జూన్ 9 పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు ప్రకాశం జిల్లా పి.జి.ఆర్.ఎస్ లో డి.ఆర్.ఓ.ఓబులేసు గారిని కలిసి ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అవినీతి,అసమర్థత కారణంగా జిల్లాలోని దివ్యాంగులు తీవ్రంగా నష్టపోతున్నారని విచారించి చర్యలు తీసుకోవాలని కోరిన మదర్ తెరిసా దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు సయ్యద్. అమీర్ హంజా..ప్రకాశం జిల్లాలో దివ్యాంగులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కారణం అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దివ్యాంగులను తీవ్రంగా మోసం చేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ మీద ఎన్నో ఫిర్యాదులు వచ్చిన తమరు చర్యలు తీసుకోకపోవడం ప్రధాన కారణం..2021-2022 సంవత్సరాలకు సంబంధించి దివ్యాంగుల బ్యాక్ లాక్ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పోస్టులను భర్తీ చేయలేదు.అలాగే 2022-2023 సంవత్సరాలకు సంబంధించి సుమారు 13 పోస్టులను భర్తీ చేయాల్సి ఉన్న విచారణల పేరుతో జాప్యం కారణంగా అర్హులైన దివ్యాంగులు సంవత్సరాల తరబడి ఉద్యోగ సర్వీస్ ను,జీతాన్ని కోల్పోవాల్సి వస్తుంది దీనంతటికీ కారణం అసమర్థ అసిస్టెంట్ డైరెక్టర్ గారె..రాష్ట్రంలోని ఏ జిల్లాలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా దివ్యాంగుల బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ చేయకుండా అవినీతి ఆరోపణలతో విచారణలు ఎదుర్కొంటున్న అధికారి గురజాల. అర్చన గారే..దివ్యాంగుల హక్కుల చట్టం అమలు కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న నేటికీ మరల సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు ఎందుకంటే అసిస్టెంట్ డైరెక్టర్ గారి మీద పలువురు దివ్యంగా సంఘాలు ఆరోపణలు చేయటం వలనే మరల సమావేశాన్ని ఏర్పాటు చేయడం లేదని జిల్లాలోని దివ్యాంగులు బాహటంగానే ఆరోపణలు చేస్తున్నారు.అలాగే దివ్యాంగులకు ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ ఒకసారి ఏర్పాటుచేసి మామా అనిపించి మరలా ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం అసిస్టెంట్ డైరెక్టర్ నిర్లక్ష్యానికి ప్రతీక..ఇలా చెప్పుకుంటూ పోతే ఇప్పటికే తమరి వద్ద ఎన్నో ఫిర్యాదులు అసిస్టెంట్ డైరెక్టర్ గారి మీద వచ్చిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుకుంటూ మరొక ముఖ్య విషయం తెలియచేయాలనుకుంటున్నాము..ఒంగోలు సంతపేటలోని దివ్యాంగుల బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తక్కువ అయినా ఎక్కువ మందికి బిల్లులు పెట్టి ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయ అధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారు లక్షలకు లక్షలు దిగమింగి దొంగ బిల్లులు పెట్టి పబ్బం కడుపుకుంటున్న అధికారుల మీద విచారణ జరిపి ప్రభుత్వ సొమ్ము వృధా కాకుండా కాపాడవలసిందిగా కోరుకుంటూ దీని మీద విజిలెన్స్ విచారణ జరిపించినట్లయితే వారి అవినీతి బయటకు వస్తుందని జిల్లాలోని దివ్యాంగులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు పసుమర్తి. రాజేష్, సయ్యద్. రసూల్ భాషా,వెంకటేశ్వర్లు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## నారే గూడెంగ్రామ సమస్య లు తీర్చండి..!! తహసీల్దార్ కు గ్రామస్తుల వినతి..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 9 (జనం రిపోర్టర్)నవాబుపేట మండలపరిధిలోని నారెగూడ గ్రామం లోని 560ఎకరాల భూమి సమస్య ను తీర్చాలని గ్రామస్తులు రెవిన్యూ సదస్సు లో ఫిర్యాదు చేశారు. వర్క్ ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆలూరు దొర సీతారామ రావ్ కు చెందిన సర్వే నంబర్ 1 నుంచి 130 వరకుపలు సర్వే నంబర్స్ లల్లో సుమారు 560 ఎకరాల భూమి ని 100 ఏళ్ల కింద గ్రామస్తులు కొనుగోలు చేశామని తెలిపారు. . కానీ అప్పట్లో సర్వే చేసి రికార్డు ప్రకారం భూములు ఇవ్వలేరని, కబ్జా లో ఉన్న ప్రకారంగా ఉండమని చెప్పారన్నారు. దాని ప్రకారం గా 100ఏళ్ల నుంచి సుమారు 140 మంది రైతులు వారికీ కేటాయించి న ప్రకారం కబ్జా లో ఉన్నామన్నారు. గూగుల్ సర్వే ప్రకారం అవి లేవన్నారు. బేగరి బాలయ్య



తండ్రి పెంటయ్య సర్వే నంబర్ 22/ఉ 39. కుంటలు 22/రు 29 కుంటలు పి ఓ బి డబుల్ కటింగ్ ను తొలగించాలని గత పది సంవత్సరాల నుండి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన కాళ్లు నొప్పి కావడమే తప్ప పని పూర్తవుతలే అని చెప్పి ఆయన ఆవేదన కావున తాము కబ్జా లో ఉన్న ప్రకారం రికార్డులు, గూగుల్ మ్యాప్ లను మార్చాలని కోరారు. ఈ విషయమై తాము ఇది వరకే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. రెవెన్యూ రైతు సదస్సులో ఆర్ ఐ రజితకు పిర్యాదు చేశారు. జూనియర్ సూపర్డెంట్ పరమేష్, మౌనిక, పంచాయతీ కార్యదర్శి భాను ప్రసాద్ ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన పలువురు రైతు లు, ఉన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగ్యడా పరమయ్య,బేగరి బాలయ్య, శివరాజ్, బావికాడి శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర పెంటవీడు గ్రామస్తులు కి వినతి పత్రం



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో గత 15 రోజుల క్రితం గ్రామంలో ఉన్న ఇళ్లకు షాపులకు రోడ్డుకు ఇరువైపులా12 మీటర్ల మేరకు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగింది అందుకు గాను నోటీసులు అందుకున్న షాపులకు సంబంధించిన వ్యాపారస్తులు గృహాలకు సంబంధించినవారు ఎటపాక ఎమ్మార్వో కారం సుబ్బారావు గారిని కలిసి వారు సూచించిన ప్రకారం రోడ్ల విస్తీర్ణం పెంచినట్లయితే తామంతా నష్టపోతామని చాలామంది రోడ్డునా పడాల్సిన పరిస్థితి ఉందని ఇప్పటికే పోలవరం నిర్వాసితులుగా ఇబ్బందులు పడుతున్నామనీ వచ్చే గోదావరి వరదలకు కూడా రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంటుందని కనుక పోలవరం ప్యాకేజీ ఇచ్చి మమ్మలను ఖాళీ చేపించేంతవరకు మాకు ఈ నోటీసుల నుంచి వెసులుబాటు కల్పించగలరని కోరడం జరిగింది దానికి సంబంధించి ఎమ్మార్వో కారం సుబ్బారావు సానుకూలంగా స్పందించి మీ యొక్క సమస్యను అధికారులతో చర్చిస్తానాని మీకు వెసులుబాటు కల్పించే విధంగా నా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ అనుసూరి బెనర్జీ మారాసు నాగేశ్వరావు షన్ను తాజు చల్లా రాజు బొజ్జ దుర్గాప్రసాద్ నల్లజాల శ్రీను పసుపులేటి రాంబాబు సంకా అయ్యప్ప దొడ్డి రామకృష్ణ చుక్క అప్పల రెడ్డి పసుపులేటి రాంరెడ్డి లు పాల్గొన్నారు



## మౌంట్ ఫోర్ట్ పాఠశాలకు ప్రతిభా అవార్డు



రేపల్లె (జనం రిపోర్టర్) : మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు షైనింగ్ స్టార్స్ (ప్రతిభ అవార్డు)ల పండుగలి ప్రతి సంవత్సరం అవార్డులను కైవసం చేసుకోవడంలో మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రథమ స్థానంలో ఉంటుందని మరొకసారి నిరూపించారు. ఈ తరహాలో 2025 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన (ప్రతిభ అవార్డ్స్) షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి గారు మరియు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మరియు బాపట్ల జిల్లా ముఖ్య అతిథుల చేతులమీదుగా మా పాఠశాలకు చెందిన విద్యార్థి తుపాకుల ఉషశ్రీ ప్రతిభా పురస్కార పత్రం, 20 వేల రూపాయల నగదు బహుమతి మరియు మెడల్ ను అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఉషశ్రీకి అభినందనలు తెలియజేశారు.

## పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని కలిసిన చేవెళ్ల కాంసెన్సీ ఇంచార్జి భీమ్ భరత్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) : పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ని పరిగి ఎమ్మెల్యే కార్యాలయంలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ రెడ్డి , శ్రీధర్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం ప్రసాద్కుమార్ ,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.....

